www.eenadupratibha.net

# టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 మోడల్ పేపర్

## పేపర్-1 జనరల్ నాలెడ్జ్

**సమయం: 2 గం. 30 ని.** **మార్కులు: 150**

**1.** కిందివాటిలో సరికానిది.

1) హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలకు; నిజాంసాగర్ లాంటి అనేక ప్రాజెక్టులను రూపొందించి తెలంగాణ సాగునీటి రంగ పితామహుడిగా కీర్తి పొందిన నిజాం కాలంనాటి ప్రముఖ చీఫ్ ఇంజినీర్ 'మీర్ అహ్మద్ అలీ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్' జన్మదినమైన జులై 11ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇంజినీర్ల దినోత్సవంగా నిర్వహిస్తుంది.

2) తెలంగాణ తొలి సాగునీటి ప్రాజెక్టు నిజాంసాగర్‌ను కామారెడ్డి జిల్లాలోని గోదావరి నదిపై నిర్మించారు.

3) నీటి పారుదల రంగ నిపుణుడు, ప్రముఖ చీఫ్ ఇంజినీర్ దివంగత ఆర్. విద్యాసాగర్ రావు జ్ఞాపకార్థం నల్గొండలోని డిండి ఎత్తిపోతల పథకం పేరును తెలంగాణ ప్రభుత్వం 'ఆర్. విద్యాసాగర్ రావు డిండి ఎత్తిపోతల పథకం'గా మార్చింది.

4) 2018 ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కె. నేహాల్ అనే బాలుడిని సాగునీటి పారుదల శాఖ ప్రచారకర్తగా నియమించింది.

**2.** ఏటా సెప్టెంబరు 9న కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. అయితే కిందివాటిని జతపరచండి.

| సంవత్సరం | కాళోజీ పురస్కార గ్రహీత |
|---|---|
| a) 2015 | i) గోరేటి వెంకన్న (నాగర్ కర్నూల్) |
| b) 2016 | ii) అమ్మంగి వేణుగోపాల్ (రంగారెడ్డి) |
| c) 2017 | iii) అంపశయ్య నవీన్ (వరంగల్) |
| d) 2018 | iv) రావులపాటి సీతారాం (ఖమ్మం) |

1) a-ii, b-iv, c-i, d-iii
2) a-iv, b-i, c-ii, d-iii
3) a-ii, b-i, c-iv, d-iii
4) a-ii, b-iii, c-iv, d-i

**3.** జాతీయ క్రీడా విశ్వవిద్యాలయ చట్టానికి 2018, ఆగస్టు 17న రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. 2018, మే 31 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం దేశంలో మొదటి క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏ రాష్ట్రంలో నెలకొల్పారు?

1) మణిపూర్ 2) పంజాబ్ 3) హరియాణా 4) అసోం

**4.** తెలంగాణకు చెందిన అనేక ఉత్పత్తులకు, కళలకు భారత ప్రభుత్వం 'భౌగోళిక గుర్తింపు' హోదాని కల్పించింది. అయితే వాటిని సంబంధిత ప్రాంతాలతో జతపరచండి.

| ఉత్పత్తి/ కళ | ప్రాంతం |
|---|---|
| a) గొల్లభామ చీరలు | i) పెంబర్తి |
| b) సిల్వర్ ఫిలిగ్రీ | ii) నారాయణ పేట్ |
| c) చేనేత చీరలు | iii) కరీంనగర్ |
| d) ఇత్తడి లోహకళ | iv) సిద్దిపేట |

1) a-ii, b-i, c-iv, d-iii
2) a-iv, b-i, c-ii, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iv, b-iii, c-ii, d-i

www.eenadupratibha.net

**5.** కిందివాటిలో సరికాని జత.

1) జి. రాజేశం గౌడ్ – తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం ఛైర్మన్

2) బి.ఎస్. రాములు – తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల(బీసీ) సంఘం ఛైర్మన్

3) అబ్దుల్ వహీద్ – తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంఘం ఛైర్మన్

4) సోమ రాజా సదారాం – తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్

**6.** ఇంటి నుంచి పారిపోయి, తప్పిపోయి వీధి బాలలుగా, బాల కార్మికులుగా వెట్టిచాకిరీ జీవితాన్ని గడుపుతున్న బాలలను రక్షించి వారికి పునరావాసం కల్పించడానికి, వారి తల్లిదండ్రులు/ సంరక్షకుల దగ్గరకు చేర్చడానికి బచ్‌పన్ బచావో ఆందోళన్, క్యాప్ జెమిని సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఏ మొబైల్ ఆప్‌ను 2018, జూన్ 29న ఆవిష్కరించారు?

1) స్మైల్ 2) రీ–యునైట్ 3) ముస్కాన్ 4) రీ–బర్త్

**7.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) స్కాట్ మారిసన్ – ఆస్ట్రేలియా నూతన ప్రధాని

2) ఇమ్రాన్ ఖాన్ – పాకిస్థాన్ నూతన ప్రధాని

3) మహథిర్ బిన్ మొహమద్ – ఇండోనేషియా నూతన ప్రధాని

4) మిగెల్ డియాజ్ కెనల్ – క్యూబా నూతన అధ్యక్షుడు

**8.** కిందివాటిలో సరైన వాటిని గుర్తించండి.

a) అర్జెంటీనాకు చెందిన జువాన్ మార్టిన్ డెల్ పోట్రోని ఓడించి సెర్బియా దేశానికి చెందిన నొవాక్ జకోవిచ్ 2018 యూఎస్ ఓపెన్ టైటిల్‌ని సాధించాడు.

b) 2018 యు.ఎస్. ఓపెన్ టైటిల్ – నొవాక్ జకోవిచ్‌కి మూడో యూఎస్ ఓపెన్ టైటిల్. కెరీర్ మొత్తంలో 14వ గ్రాండ్‌స్లామ్ టైటిల్.

c) అమెరికాకు చెందిన సెరెనా విలియమ్స్‌ని 6 – 2, 6 – 4 తేడాతో ఓడించి జపాన్‌కి చెందిన నవోమి ఒసాకా 2018 యూఎస్ ఓపెన్ టైటిల్‌ని గెలుచుకుంది.

d) యూఎస్ ఓపెన్‌ని గెలిచి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి జపనీస్ ప్లేయర్‌గా 20 ఏళ్ల నవోమి ఒసాకా రికార్డు సృష్టించింది.

1) a, c సరైనవి 2) c, d సరైనవి 3) a, c, d సరైనవి 4) అన్నీ సరైనవి

**9.** తెలంగాణ తొలి 'గ్రాండ్ మాస్టర్' హోదాని పొందిన యువ చెస్ క్రీడాకారుడు ఇరిగేసి అర్జున్ ఏ జిల్లాకు చెందినవాడు?

1) వరంగల్ 2) సిద్దిపేట 3) హైదరాబాద్ 4) ఆదిలాబాద్

**10.** 12 ఏళ్లలోపు వయసున్న మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడే వారికి ఉరిశిక్ష విధించాలని ఇటీవల పోక్సో చట్టాన్ని (లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించే చట్టం) సవరించారు. అయితే ఈ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 2014 2) 2012 3) 2013 4) 2011

**11.** భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ జ్ఞాపకార్థం 2018, ఆగస్టులో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర రాజధాని పేరుని 'అటల్ నగర్'గా మార్చింది?

1) మధ్యప్రదేశ్ 2) రాజస్థాన్ 3) అసోం 4) ఛత్తీస్‌గఢ్

**12.** కిందివాటిలో సరికాని జత.

1) కె. విజయ్ రాఘవన్ – భారత ప్రధాని ముఖ్య శాస్త్రీయ సలహాదారుడు

2) డా. జి. సతీష్‌రెడ్డి – రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) నూతన ఛైర్మన్

3) దినేశ్‌గుప్తా – భారత భూ వైజ్ఞానిక సర్వే సంస్థ (జీఎస్ఐ) నూతన డైరెక్టర్ జనరల్

4) రాజీవ్ బన్సాల్ – హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) నూతన సీఎండీ

**13.** 2018, మే 31న దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సమాఖ్య (సార్క్) 'సాంస్కృతిక రాజధాని'గా ఏ నగరాన్ని ప్రకటించారు?

1) వారణాసి 2) థింపూ 3) లాహోర్ 4) కాఠ్‌మాండూ

**14.** కిందివాటిలో సరికాని జత.

1) ఏప్రిల్ 24 – జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

2) నవంబరు 26 – రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్)

3) సెప్టెంబరు 9 – అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

4) మే 3 – ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

**15.** 2018, ఫిబ్రవరి 12న విడుదల చేసిన భారత అటవీ నివేదిక ప్రకారం అటవీ విస్తీర్ణాన్ని పెంచడంలో అగ్రస్థానంలో ఉన్న మొదటి మూడు రాష్ట్రాల వరుస క్రమాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ 2) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు

3) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ 4) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా

**16.** 2018 మేలో కేరళలోని ఏ జిల్లాల్లో 'నిఫా' వైరస్ విజృంభించింది?

1) పాలక్కడ్, మలప్పురం 2) కోజికోడ్, మలప్పురం

3) పాలక్కడ్, కోజికోడ్ 4) కోజికోడ్, తిరువనంతపురం

**17.** 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి కిందివాటిలో సరికాని వాటిని గుర్తించండి.

a) ఎన్.కె. సింగ్ ఛైర్మన్‌గా 2017, నవంబరు 27న భారత రాష్ట్రపతి ఏర్పాటు చేసిన 15వ ఆర్థిక సంఘం 2019, అక్టోబరు 30లోగా తన నివేదికను సమర్పించాలి.

b) 15వ ఆర్థిక సంఘం సిఫారసులు 2020 – 25 మధ్యకాలంలో అమలు కానున్నాయి.

c) 2011 – జనాభా లెక్కల ప్రాతిపదికన 15వ ఆర్థిక సంఘం తన సిఫారసులను చేయనుంది.

d) కోశ (విత్త) బాధ్యత, బడ్జెట్ నిర్వహణా చట్టం – 2003ని (ఎఫ్ఆర్‌బీఎం చట్టం – 2003) పూర్తిగా సమీక్షించడంతోపాటు గత 12 ఏళ్లుగా ఆ చట్టం అమలుతీరుని అధ్యయనం చేసి భవిష్యత్ రోడ్ మ్యాప్‌కి సంబంధించి అవసరమైన సలహాలు, సూచనల కోసం భారత ప్రభుత్వం 2016, మే 18న ఎన్.కె. సింగ్ ఛైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

1) c సరైంది 2) a సరైంది 3) d సరైంది 4) అన్నీ సరైనవి

**18.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) నరేంద్రసింగ్ తోమర్ – కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి

2) ఉమాభారతి – కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖ మంత్రి

3) జూపల్లి కృష్ణారావు – తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

4) అనంత్‌కుమార్ – కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి

**19.** 2018, ఆగస్టు 18 – సెప్టెంబరు 2 వరకు ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్ నగరాల్లో నిర్వహించిన 18వ ఆసియా క్రీడలకు సంబంధించి కిందివాటిలో సరైనవి.

a) పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన తొలి 3 దేశాలు – చైనా, జపాన్, దక్షిణ కొరియా.

b) 15 స్వర్ణాలు, 24 రజతాలు, 30 కాంస్యాలతో మొత్తం 69 పతకాలను గెలుచుకుని పతకాల పట్టికలో భారతదేశం 8వ స్థానంలో నిలిచింది.

c) కుస్తీలో స్వర్ణం గెలుచుకున్న తొలి భారతీయుడు – భజరంగ్ పూనియా – హరియాణా.

d) కుస్తీలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయురాలు – వినేశ్ ఫోగట్ – హరియాణా.

1) a, b, d సరైనవి 2) a, b, c సరైనవి 3) b, c, d సరైనవి 4) అన్నీ సరైనవి

**20.** కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్న తెలంగాణ సాహితీవేత్తలను ఆ పురస్కారం రావడానికి కారణమైన పుస్తకాలతో జతపర్చండి.

| రచయిత | పుస్తకం |
|---|---|
| a) దాశరథి కృష్ణమాచార్య | i) మంటలు – మానవుడు |
| b) డాక్టర్ సి. నారాయణరెడ్డి | ii) తిమిరంతో సమరం |
| c) అంపశయ్య నవీన్ | iii) స్వర లయలు |
| d) సామల సదాశివ | iv) కాలరేఖలు |

1) a-iv, b-iii, c-ii, d-i
2) a-ii, b-i, c-iv, d-iii
3) a-iv, b-i, c-ii, d-iii
4) a-ii, b-iv, c-i, d-iii

**21.** కిందివాటిలో సరైనవి.

a) గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని రూపుమాపే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2018, మార్చి 8న భారత ప్రధాని నరేంద్ర మోదీ నేషనల్ న్యూట్రిషన్ మిషన్ (రాష్ట్రీయ పోషణ్ అభియాన్) అనే కార్యక్రమాన్ని రాజస్థాన్‌లోని ఝుంఝును వద్ద ప్రారంభించారు.

b) పోషకాహార లోపంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఏటా సెప్టెంబరు నెలని 'జాతీయ పోషకాహార మాసంగా' నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

c) 2016 – 25 దశాబ్దాన్ని ఐక్యరాజ్య సమితి 'అంతర్జాతీయ పోషకాహార కార్యాచరణ దశాబ్దం'గా ప్రకటించింది.

d) జాతీయ పోషకాహార సంస్థ హైదరాబాద్‌లో ఉంది.

1) a, d సరైనవి
2) a, b, d సరైనవి
3) a, c, d సరైనవి
4) అన్నీ సరైనవి

**22.** భారత ప్రభుత్వం ప్రారంభించిన 'స్వచ్ఛ్ ఐకానిక్ ప్లేసెస్' అనే కార్యక్రమం కింద నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) అనే ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణలోని ఏ వారసత్వ ప్రదేశాన్ని/ నిర్మాణాన్ని దత్తత తీసుకుంది?

1) గోల్కొండ కోట
2) చార్మినార్
3) రామప్ప దేవాలయం
4) వేయిస్తంభాల గుడి

**23.** 'మైజర్నీ ఫ్రమ్ మార్క్సిజం – లెనినిజం టు నెహ్రూవియన్ సోషలిజం' పుస్తకాన్ని రాసిన ప్రముఖ ఆర్థికవేత్త?

1) సీహెచ్ హనుమంతరావు
2) వివేక్ దేబ్రాయ్
3) అమర్త్యసేన్
4) మన్మోహన్ సింగ్

**24.** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం – 2018 ఇతివృత్తం?

1) అక్షరాస్యత, జీవనోపాధి
2) అక్షరాస్యత, గ్రామీణాభివృద్ధి
3) అక్షరాస్యత, నైపుణ్యాల అభివృద్ధి
4) అక్షరాస్యత, మహిళల గౌరవం

**25.** మలి దశ తెలంగాణ ఉద్యమంలో చేసిన పోరాట కార్యక్రమాలు, చోటు చేసుకున్న ప్రధాన సంఘటనలను అవరోహణ క్రమంలో అమర్చండి.

i) మిలియన్ మార్చ్
ii) జైబోలో తెలంగాణ సినిమా విడుదల
iii) ప్రొఫెసర్ జయశంకర్ మరణం
iv) తెలంగాణ మార్చ్ (లేదా) సాగర హారం
v) సకల జనుల సమ్మె

1) ii, i, iii, v, iv
2) i, iii, ii, v, iv
3) ii, i, iii, iv, v
4) ii, iii, i, v, iv



www.eenadupratibha.net

**26.** తెలంగాణలోని కొత్తగా ఏర్పడిన 31 జిల్లాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది.

1) అత్యల్ప అక్షరాస్యత ఉన్న జిల్లాలు – జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి

2) అత్యల్ప స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న జిల్లాలు – హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి

3) అత్యధిక గ్రామీణ జనాభా ఉన్న జిల్లాలు – వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి, మెదక్

4) అత్యధిక అటవీ విస్తీర్ణం ఉన్న జిల్లాలు – జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్

**27.** 2018లో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాలను అందుకున్న హైదరాబాద్‌కి చెందిన కూచిపూడి సంప్రదాయ నృత్యకారిణులు?

1) రాధా రెడ్డి, దీపికా రెడ్డి
2) రాధా రెడ్డి, భావనా రెడ్డి
3) దీపికా రెడ్డి, భావనా రెడ్డి
4) దీపికా రెడ్డి, అరుణా బుద్ధారెడ్డి

**28.** 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

a) లక్ష్యం – తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అడవుల శాతాన్ని 24 నుంచి 33కు పెంచాలి.

b) నినాదం – కోతులు వాపస్ పోవాలి - వానలు వాపస్ రావాలి.

c) 2015, జులై 3న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రాంగణంలో సంపంగి మొక్కలను నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం మొదటి దశను ప్రారంభించారు.

d) 2018, ఆగస్టు 1న సిద్దిపేట జిల్లాలో ఉన్న గజ్వేల్‌లోని ఇందిరాచౌక్ వద్ద సీఎం కేసీఆర్ కదంబ మొక్కను నాటి హరితహారం నాలుగో దశను ప్రారంభించారు.

1) a, d సరైనవి
2) d సరైంది
3) a, c సరైనవి
4) ఏదీకాదు

**29.** కిందివాటిలో సరైనవి.

a) ప్రజలు, పట్టాదారులు తమ భూమి వివరాలను నేరుగా తెలుసుకోవడానికి వీలుగా సుపరిపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'భూమి రికార్డుల వివరాల ప్రజా పోర్టల్' – మా భూమి

b) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'సమీకృత భూ రికార్డుల నిర్వహణ వ్యవస్థ' వెబ్‌సైట్ – ధరణి

c) తెలంగాణలోని నిజాం రాచరిక వ్యవస్థను ప్రతిబింబించేలా సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు రూపొందించిన సాంఘిక నాటకం పేరు – మా భూమి

d) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేపథ్యంగా ప్రముఖ బెంగాలీ దర్శకుడు గౌతమ్ ఘోష్ తీసిన సినిమా – మా భూమి

1) a, d సరైనవి
2) a, b సరైనవి
3) a, c, d సరైనవి
4) అన్నీ సరైనవి

**30.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) 10వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు – 2018 జులై – కేప్‌టౌన్ – దక్షిణాఫ్రికా

2) 4వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సు – 2018 ఆగస్టు – కాఠ్‌మాండూ – నేపాల్

3) 11వ ప్రపంచ హిందీ సదస్సు – 2018 ఆగస్టు – పోర్ట్‌లూయిస్ – మారిషస్

4) అంతర్జాతీయ గణిత శాస్త్రజ్ఞుల సదస్సు – 2018 ఆగస్టు – రియో డి జెనిరో – బ్రెజిల్

**31.** దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న పేద కుటుంబాలకు ఉచితంగా, రూ.500 చెల్లింపుతో ఇతర కుటుంబాలకు 2018, డిసెంబరు 31 నాటికి దేశంలోని ప్రతి ఇంటికీ విద్యుత్ కనెక్షన్ అందించడానికి ప్రధాని నరేంద్ర మోదీ 2017, సెప్టెంబరు 25న ప్రారంభించిన పథకం?

1) ఉజాలా
2) రూసా
3) సౌభాగ్య
4) ఉజ్వల్



www.eenadupratibha.net

**32.** 2015, జులై 25న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్‌జ్యోతి యోజన' ఉద్దేశం ఏమిటి?

1) గ్రామాల విద్యుదీకరణ అంటే దేశంలోని గ్రామాలన్నింటికీ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం

2) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లు అందించడం

3) గ్రామీణ ప్రాంత యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించడం

4) గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

**33.** దేశంలో విద్యుదీకరించిన చివరి గ్రామంగా 2018, ఏప్రిల్ 28న అధికారికంగా గుర్తించిన 'లేసాంగ్' అనే గ్రామం ఏ రాష్ట్రంలో ఉంది?

1) మేఘాలయ 2) అరుణాచల్ ప్రదేశ్

3) మిజోరాం 4) మణిపూర్

**34.** విపత్తు నిర్వహణ నివారణ దశలను వరుసక్రమంలో అమర్చండి.

a) విపత్తులు సంభవించడం

b) అత్యవసర స్పందన, సహాయం

c) పునరావాసం, పునర్నిర్మాణం

d) నష్ట నివారణ

e) సంసిద్ధత

1) e, d, c, b, a 2) a, b, c, d, e 3) b, a, c, e, d 4) d, c, b, a, e

**35.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) సునామీలు అత్యధికంగా సముద్రంలోని భూకంప ప్రక్రియ, అగ్ని పర్వతాలు పేలడం, కొండ చరియలు విరిగిపడటం వల్ల సంభవిస్తాయి.

2) జపనీస్ భాషలో సునామీ అంటే హార్బర్‌వేవ్ అని అర్థం.

3) సునామీ ఏ సమయంలోనైనా సంభవించవచ్చు.

4) సునామీ సంభవించినప్పుడు సముద్ర అలల వేగం గంటకు 900 కిలోమీటర్లు ఉంటుంది.

**36.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి.

a) 2016 డిసెంబరు జాతీయ కరవు నిర్వహణ కరదీపిక ప్రకారం 750 మి.మీ. కంటే తక్కువ వర్షపాతం ఉంటే దాన్ని దీర్ఘకాలిక కరవుగా ప్రకటించారు.

b) తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ప్రతి అయిదు సంవత్సరాల్లో రెండుసార్లు కరవు ఏర్పడుతుంది.

1) a సరైంది 2) b సరైంది

3) a, b సరైనవి 4) a, b సరైనవి కావు.

**37.** కిందివాటిలో సరికానిది.

a) భారత ఉపరితల భూభాగంపై అధిక భూకంపాలు హిమాలయ పాదాల వద్ద సంభవిస్తాయి.

b) జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక ప్రకారం 59% భారత భూభాగం దుర్బల స్థితిలో ఉంది.

c) భూకంప తీవ్రత జోన్లలో హైదరాబాద్ 2వ, దిల్లీ 4వ జోన్లలో ఉన్నాయి.

d) డిటెక్టర్ల ద్వారా భూకంపాలను ముందే గుర్తించవచ్చు.

1) a 2) c 3) d 4) b

**38.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a) జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక | i) కేబినెట్ కార్యదర్శి |
| b) జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ ఛైర్మన్ | ii) 2016, జూన్ 1 |
| c) పరిశ్రమలు, రసాయనాల విస్ఫోటనం | iii) 2005, డిసెంబరు 23 |
| d) జాతీయ విపత్తు నిర్వహణ చట్టం | iv) పర్యావరణ, అటవీ మంత్రి |
| e) కరవు కాటకాలు, చీడపురుగులు | v) వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి |
| | vi) పరిశ్రమల మంత్రి |

1) a-i, b-iii, c-vi, d-v, e-iv
2) a-ii, b-i, c-iv, d-iii, e-v
3) a-v, b-iii, c-ii, d-i, e-vi
4) a-ii, b-i, c-iv, d-v, e-iii

**39.** కిందివాటిలో సరైనవి.

a) 2018, మార్చి 11న అంతర్జాతీయ సౌరకూటమి మొదటి సదస్సు – న్యూదిల్లీ (ఇండియా)

b) 2017, నవంబరు 6న సీవోపీ – 23 వాతావరణ మార్పు సదస్సు – బాన్ (జర్మనీ)

c) 2016, అక్టోబరు 15న ఓజోన్ క్షీణత తగ్గింపు సదస్సు – కిగాలి (రువాండా)

d) 2015, సెప్టెంబరు 25న అంతర్జాతీయ సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సదస్సు – న్యూయార్క్ (అమెరికా)

e) 2015, మార్చి 18న అంతర్జాతీయ మూడో విపత్తు తీవ్రత తగ్గింపు సదస్సు – సెండాయ్ (జపాన్)

1) a, b, సరైనవి, d, e తప్పు
2) b, c, d సరైనవి a, e తప్పు
3) a, b, c, d సరైనవి e తప్పు
4) అన్నీ సరైనవే

**40.** కిందివాటిలో సరికాని జత.

a) మాంట్రియల్ ప్రోటోకాల్ – ఓజోన్ క్షీణత తగ్గింపు

b) క్యోటో ప్రోటోకాల్ – వాతావరణ మార్పు ఒప్పందం

c) మొదటి మానవ పర్యావరణ ప్రపంచ స్థాయి సదస్సు – 1972, జూన్ 5, స్టాక్ హోం

d) మొదటి పృథ్వీ సదస్సు – 1992, జూన్ 4, రియో డి జెనిరో

e) అంతర్జాతీయ పర్యావరణ సంస్థ (యూఎన్ఈపీ) – 1982, కిగాలి, రువాండా

1) e
2) a
3) b
4) d

**41.** కిందివాటిలో ఆకస్మిక వరదలకు సంబంధించనిది.

1) సైక్లోన్
2) అధిక వర్షం
3) బయోలాజికల్ డిజాస్టర్
4) సునామీ

**42.** భూపాతాలు/ కొండచరియలు విరిగిపడటం దేని వల్ల జరుగుతుంది?

1) తీవ్రమైన వర్షపాతం
2) నిట్రమైన వాలు ప్రాంతాలు
3) నేలకోత ద్వారా వన నిర్మూలన
4) అన్నీ

**43.** కిందివాటిలో సరికాని జత.

1) డిజాస్టర్ – ఫ్రెంచ్
2) సైక్లోన్ – గ్రీకు
3) సునామీ – జపనీస్
4) టోర్నడో – జర్మనీ



www.eenadupratibha.net

**44.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| a) 2018 ఫిలిప్పీన్స్ టైఫూన్ | i) వార్ధా |
| b) 2017 అమెరికా హరికేన్ | ii) ఫుకుషిమా |
| c) 2004 తమిళనాడు అగ్నిప్రమాదం | iii) కుంభకోణం |
| d) 2011 జపాన్ న్యూక్లియర్ విస్ఫోటనం | iv) ఇర్మా |
| e) 2016 తమిళనాడు తుపాన్ | v) మ్యాంగ్‌ఖుట్ |

1) a-i, b-ii, c-iii, d-iv, e-v
2) a-v, b-iv, c-iii, d-ii, e-i
3) a-v, b-iv, c-ii, d-iii, e-i
4) a-i, b-ii, c-iv, d-iii, e-v

**45.** ఆర్థిక వృద్ధి సాధన ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి, అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందేలా చేసేది?

1) సమ్మిళిత వృద్ధి
2) ఆర్థిక వృద్ధి
3) ఆర్థికాభివృద్ధి
4) మూలధన కల్పన

**46.** జనాభా పరిణామ సిద్ధాంతంలో అల్ప జనన, మరణ రేటు, చిన్న కుటుంబం, అల్ప జనాభావృద్ధి రేటు అనేవి ఏ దశను సూచిస్తాయి?

1) మొదటి దశ
2) మూడో దశ
3) నాలుగో దశ
4) రెండో దశ

**47.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| a) అందుబాటులో ఉన్న ఉత్పాదక వనరులను గరిష్ఠంగా ఉపయోగించుకోలేని పరిస్థితి | i) సాపేక్ష పేదరికం |
| b) శ్రామికులు ఒక వృత్తి నుంచి మరో వృత్తికి మార్పు చెందే పరిస్థితి | ii) నిరపేక్ష పేదరికం |
| c) తినడానికి తిండి, కట్టుకోవడానికి వస్త్రాలు, ఉండటానికి ఇల్లు లేని పరిస్థితి | iii) సంఘృష్ట నిరుద్యోగిత |
| d) ఒక స్థాయి ఆదాయ వర్గాన్ని మరో స్థాయి ఆదాయ వర్గంతో పోల్చే పరిస్థితి | iv) అల్ప ఉద్యోగిత |

1) a-iv, b-iii, c-ii, d-i
2) a-i, b-ii, c-iii, d-iv
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-i, b-ii, c-iv, d-iii

**48.** పంచవర్ష ప్రణాళికలు, వాటి ప్రధాన లక్ష్యాల్లో సరికాని జతను గుర్తించండి.

1) ఎనిమిదో ప్రణాళిక (1992 – 97) – మానవ వనరుల అభివృద్ధి
2) తొమ్మిదో ప్రణాళిక (1997 – 2002) – సమానత్వం, సామాజిక న్యాయంతో కూడిన వృద్ధి
3) పదకొండో ప్రణాళిక (2007 – 12) – సమ్మిళిత వృద్ధి
4) పన్నెండో ప్రణాళిక (2012 – 17) – ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలన

**49.** 'శాస్త్ర, సాంకేతిక రంగంలో పరిశోధనలు, అభివృద్ధి కోసం టెక్నాలజీ విజన్ 2020 సమ్మిళిత వృద్ధి'ని సాధించడానికి రూపొందించిన పథకం?

1) మిషన్ ధనుష్ 2) మిషన్ రీచ్ 3) మిషన్ టెక్నాలజీ 4) మిషన్ విజన్

**50.** 2018 సామాజిక – ఆర్థిక సర్వే ప్రకారం తెలంగాణకు సంబంధించి కిందివాటిలో సరైనవి.

a) అత్యధిక పంటల సాంద్రత – నిజామాబాద్, కరీంనగర్

b) అత్యల్ప పంటల సాంద్రత – ఆదిలాబాద్, సంగారెడ్డి, వికారాబాద్

c) అత్యధిక వ్యవసాయ కూలీలు ఖమ్మం జిల్లాలో ఉన్నారు.

d) ప్రస్తుతం తెలంగాణలో మూడు ప్రాంతీయ వ్యవసాయ మండలాలు ఉన్నాయి.

1) a, b, c సరైనవి 2) b, c, d సరైనవి 3) c, d సరైనవి 4) అన్నీ సరైనవే

**51.** కిందివాటిలో సరికానిది.

1) భారత రాజ్యాంగం న్యాయవాదుల స్వర్గం – ఐవర్ జెన్నింగ్స్

2) భారత రాజ్యాంగం ఐరావతం లాంటిది – హెచ్.వి. కామత్

3) అంబేడ్కర్ రాజ్యాంగ పితామహుడు – ఎమ్.వి. పైలీ

4) రాజ్యాంగ పరిషత్ హిందూ సంస్థ – చర్చిల్

**52.** కిందివాటిలో సరైనవి.

a) కేంద్ర ఎన్నికల సంఘం – 1950, జనవరి 25

b) సుప్రీంకోర్టు ఏర్పడిన సంవత్సరం – 1950, జనవరి 28

c) రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం – 1950, జనవరి 24

d) ముసాయిదా కమిటీ ఏర్పాటు – 1947, ఆగస్టు 29

1) a, b 2) a, b, c 3) b, c 4) పైవన్నీ

**53.** కిందివాటిలో సరికానిది.

1) జాతీయ ఓటర్ల దినోత్సవం – జనవరి 25 2) ప్రవాస భారతీయ దివస్ – జనవరి 9

3) జాతీయ న్యాయ దినోత్సవం – నవంబరు 24 4) మాతృభాషా దినోత్సవం – ఫిబ్రవరి 21

**54.** రాజ్యాంగ ప్రవేశికలో కింది అంశాల సరైన క్రమాన్ని తెలపండి.

1) సర్వసత్తాక, గణతంత్ర, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాలు

2) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యాలు

3) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాలు

4) సర్వసత్తాక, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాలు

**55.** ఆర్టికల్ – 23లో పేర్కొన్న 'బేగార్' అంటే?

1) తక్కువ డబ్బులిచ్చి ఎక్కువ పని చేయించుకోవడం

2) తక్కువ డబ్బులిచ్చి బలవంతంగా పని చేయించుకోవడం

3) డబ్బులు ఇవ్వకుండా బలవంతంగా పని చేయించుకోవడం

4) వస్తువులు ఇచ్చి బలవంతంగా పని చేయించుకోవడం

**56.** కిందివాటిని జతపరచండి.

A) కామన్‌కాజ్ వివాదం – 2007
B) మోహినీ జైన్ కేసు – 1992
C) కేశవానంద భారతి వివాదం – 1973
D) ఎస్.ఆర్. బొమ్మై కేసు – 1994

i) రాజ్యాంగ మౌలిక స్వరూపం
ii) లౌకికత రాజ్యాంగ మౌలిక స్వరూపం
iii) న్యాయసమీక్ష మౌలిక స్వరూపం
iv) విద్యా ప్రాథమిక హక్కు

1) A-iii, B-ii, C-iv, D-i
2) A-iii, B-iv, C-ii, D-i
3) A-iv, B-iii, C-i, D-ii
4) A-iii, B-iv, C-i, D-ii

**57.** కిందివాటిలో సరికానిది?

A) గ్రామపంచాయతీల ఏర్పాటు – ఆర్టికల్ 40
B) బాలబడి విద్య – ఆర్టికల్ 46
C) గోవధ నిషేధం – ఆర్టికల్ 48
D) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47

1) A, B
2) B మాత్రమే
3) A, B, C
4) A, B, C, D

**58.** కిందివాటిలో ప్రాథమిక విధులకు సంబంధించి సరైంది.

A) జాతీయ అత్యవసర పరిస్థితుల్లో రద్దవుతాయి
B) రాష్ట్రపతి పాలన విధించినప్పుడు రద్దవుతాయి
C) పై రెండు సందర్భాల్లో రద్దవుతాయి
D) ఎప్పుడూ రద్దుకావు

1) A మాత్రమే
2) B, C
3) D మాత్రమే
4) A, B, C, D

**59.** కిందివాటిని జతపరచండి.

A) రాష్ట్రపతి ఎన్నిక
B) రాష్ట్రపతి తొలగింపు
C) అత్యవసర అధికారాలు
D) సుప్రీంకోర్టు సలహాకోరడం

i) ఐర్లాండ్
ii) జర్మనీ
iii) కెనడా
iv) అమెరికా

1) A-i, B-iv, C-iii, D-ii
2) A-i, B-ii, C-iv, D-iii
3) A-i, B-iv, C-ii, D-iii
4) A-i, B-iii, C-ii, D-iv

**60.** కిందివాటిలో సరికానిది.

1) విదేశాంగ విధాన రూపశిల్పి – జవహర్‌లాల్ నెహ్రూ
2) సమాచార, సాంకేతిక విప్లవ ఆద్యుడు – రాజీవ్ గాంధీ
3) ఆర్థిక సంస్కరణల పితామహుడు – పి.వి. నరసింహారావు
4) సంక్షేమ పథకాల రూపకర్త – లాల్‌బహదూర్ శాస్త్రి

**61.** కిందివాటిలో సరికానిది.

A) సమన్ – పార్లమెంటు సమావేశాన్ని ముగించడం

B) అడ్జర్న్ – సభను తాత్కాలికంగా వాయిదా వేయడం

C) ప్రోరోగ్ – పార్లమెంటు సమావేశాలు ముగిశాయని ప్రకటించడం

D) సైనిడై – సభను నిరవధికంగా వాయిదా వేయడం

1) A, B 2) A, B, C 3) A మాత్రమే 4) A, B, D

**62.** కిందివాటిని జతపరచండి.

A) కోర్ట్ ఆఫ్ రికార్డు i) ప్రకరణ 131

B) తీర్పుల పున:సమీక్ష ii) ప్రకరణ 129

C) ప్రాథమిక విచారణాధికారం iii) ప్రకరణ 136

D) ప్రత్యేక అనుమతి వివాదాలు iv) ప్రకరణ 137

1) A-ii, B-iv, C-i, D-iii 2) A-ii, B-iv, C-iii, D-i

3) A-iv, B-ii, C-i, D-iii 4) A-ii, B-i, C-iv, D-iii

**63.** కిందివాటిలో సరైంది.

A) గ్రామ న్యాయాలయాల ఏర్పాటు – 2009, అక్టోబరు 2

B) హరిత ట్రైబ్యునల్ ఏర్పాటు – 2010, అక్టోబరు 19

C) ఏపీ ఉమ్మడి హైకోర్టులో ఈ – న్యాయస్థానం ప్రారంభం – 2016, జులై 17

1) A, B 2) B, C 3) A, C 4) A, B, C

**64.** రాష్ట్ర విధాన పరిషత్ సభ్యుల ఎన్నికకు సంబంధించి కిందివాటిలో సరికానిది.

1) 1/3వ వంతు శాసనసభ్యుల ద్వారా ఎన్నిక

2) 1/12వ వంతు పట్టభద్రుల ద్వారా ఎన్నిక

3) 1/6వ వంతు ఉపాధ్యాయుల ద్వారా ఎన్నిక

4) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యుల ద్వారా ఎన్నిక

**65.** కిందివాటిలో ఉమ్మడి జాబితాలో లేని అంశం?

1) అడవులు 2) విద్య

3) గ్రంథాలయాలు 4) తూనికలు, కొలతలు

**66.** కిందివాటిని జతపరచండి.

A) రాజమన్నార్ కమిషన్ – 1969 i) యూపీఏ ప్రభుత్వం

B) ఆనంద్‌పూర్ సాహిబ్ తీర్మానం – 1973 ii) తమిళనాడు

C) సర్కారియా కమిషన్ – 1983 iii) ఇందిరాగాంధీ ప్రభుత్వం

D) ఎమ్.ఎమ్. పూంఛీ కమిషన్ – 2007 iv) పంజాబ్

1) A-ii, B-iv, C-i, D-iii 2) A-iv, B-ii, C-i, D-iii

3) A-ii, B-iv, C-iii, D-i 4) A-iv, B-i, C-ii, D-iii

www.eenadupratibha.net

**67.** నోటాను (Nota – None of the above) 2013లో తొలిసారిగా ఏ అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించారు?

1) గోవా 2) దిల్లీ 3) హరియాణా 4) కేరళ

**68.** కిందివాటిలో సరికానిది.

1) స్థానిక సంస్థలకు తొలిసారిగా ఎన్నికలు – 1884

2) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా సర్పంచ్‌కు ప్రత్యక్ష ఎన్నిక – 1981

3) గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు – 2002

4) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం – 1956

**69.** కిందివాటిని జతపరచండి.

| ప్లాంట్ | కేంద్రం |
|---|---|
| A) BALCO | i) రేణుకుట్ (ఉత్తర్ ప్రదేశ్) |
| B) NALCO | ii) హిరాకుడ్ (ఒడిశా) |
| C) INDALO | iii) కొరాపుట్ (ఒడిశా) |
| D) HINDALCO | iv) కొర్బా (ఛత్తీస్‌గఢ్) |
| | v) మెట్టూరు (తమిళనాడు) |

A B C D

1) i ii iii iv

2) iv iii ii i

3) v iv iii ii

4) iv iii i ii

**70.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) బిలాయ్ ఉక్కు కర్మాగారానికి సాంకేతిక సహకారం – రష్యా

2) దుర్గాపుర్ స్టీల్ ప్లాంట్‌కు సాంకేతిక సహకారం – బ్రిటన్

3) రూర్కెలా స్టీల్ ప్లాంట్‌కు సాంకేతిక సహకారం – పశ్చిమ జర్మనీ

4) విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సాంకేతిక సహకారం – అమెరికా

**71.** భారతదేశంలో అత్యంత రద్దీ ఉండే ఓడరేవు?

1) చెన్నై 2) ముంబయి

3) విశాఖ 4) కాండ్లా

**72.** కిన్నెరసాని, మానేరు, ప్రాణహిత, ప్రవర ఏ నదికి ఉపనదులు?

1) కృష్ణా 2) గోదావరి

3) కావేరి 4) నర్మద

**73.** కిందివాటిలో రెయిన్‌బో విప్లవంలో భాగం కానివి.

1) వయిలెట్, బ్లూ విప్లవం

2) ఎల్లో, ఆరెంజ్ విప్లవం

3) గ్రీన్, రెడ్ విప్లవం

4) బ్లాక్, సిల్వర్ విప్లవం

**74.** కిందివాటిని జతపరచండి.

| పంట | ఆల్కలాయిడ్ |
|---|---|
| A) చెరకు | i) నికోటిన్ |
| B) తేయాకు | ii) కెఫిన్ |
| C) రబ్బరు | iii) లేటెక్స్ |
| D) కాఫీ | iv) థెయిన్ |
| E) పొగాకు | v) సుక్రోజ్ |

A B C D E

1) i ii iii iv v
2) v iv iii ii i
3) iii ii i iv v
4) v iv iii i ii

**75.** కిందివాటిలో సరికాని జత.

A) కులు, బంగ్రా లోయలు – హిమాచల్‌ప్రదేశ్
B) ఫ్లవర్ వ్యాలీ – ఉత్తరాఖండ్
C) సూర్మ లోయ – అసోం
D) బటర్‌ఫ్లై స్టేట్ – మహారాష్ట్ర
E) చుంబిలోయ – అరుణాచల్‌ప్రదేశ్

1) E
2) D
3) B
4) A

**76.** కిందివాటిలో బ్రహ్మపుత్ర ఉపనదులను గుర్తించండి.

A) తీస్తా
B) లోహిత్
C) మానస
D) కమెంగ్

1) A మాత్రమే
2) C మాత్రమే
3) B, D మాత్రమే
4) A, B, C, D

**77.** ఆదిలాబాద్ 'జైనాథ్ ఆలయం' దేనికి ప్రసిద్ధి?

1) శ్రీలక్ష్మి సరస్వతి
2) లక్ష్మీ నారాయణ స్వామి
3) లింగమంతుల స్వామి
4) రాజరాజేశ్వర స్వామి

**78.** కిందివాటిలో రబీ కాలపు పంటలో భాగం కానిది.

1) బార్లీ
2) పొగాకు
3) సజ్జ
4) ఆవాలు

**79.** కిందివాటిలో అత్యల్ప తీరరేఖ ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

1) లక్షద్వీప్
2) పుదుచ్చేరి
3) దమణ్ – డీవ్
4) దాద్రానగర్ – హవేలి

**80.** ప్రసిద్ధిచెందిన నఖి సరస్సు ఎక్కడ ఉంది?

1) నైనిటాల్
2) ముస్సోరి
3) రిషికేష్
4) పుష్కర్

**81.** అత్యధిక జీవవైవిధ్యం ఏ రకమైన అడవులకు అనువైంది?

1) శుష్క రుతుపవన అరణ్యాలు
2) ఆయనరేఖ వర్షపు అడవులు
3) తేమతో కూడిన ఆకురాల్చే అడవులు
4) మాంగ్రూవ్ అడవులు

**82.** కింది సంఘ సంస్కర్తల్లో హైదరాబాద్‌లో స్త్రీ విద్యకు వైతాళికుడిగా పేరుగాంచినవారు?

1) ముల్లాఅబ్దుల్ ఖయ్యూం
2) అఘోరనాథ చటోపాధ్యాయ
3) మౌల్వి మొహిబ్ హుస్సేన్
4) అందరూ

**83.** కిందివాటిని జతపరచండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| A) దారుల్ ఉలూమ్ కాలేజ్ | i) 1868 |
| B) కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ హాస్పిటల్ | ii) 1887 |
| C) దక్కన్ మైనింగ్ కంపెనీ | iii) 1855 |
| D) బ్యాంక్ ఆఫ్ బెంగాల్ | iv) 1854 |
| | v) 1944 |

1) A-iii, B-iv, C-ii, D-i
2) A-iii, B-iv, C-i, D-ii
3) A-i, B-ii, C-iii, D-iv
4) A-iv, B-iii, C-ii, D-i

**84.** కింది వాక్యాల్లో సరికానిది.

1) 1872లో సోమసుందర్ మొదలియార్ సికింద్రాబాద్‌లో గ్రంథాలయాన్ని స్థాపించాడు. ఇది తెలుగు ప్రాంతంలో నెలకొల్పిన మొదటి గ్రంథాలయం.
2) 1859లో 'రిసాల తబ్బి' అనే వైద్యప్రతిక ఉర్దూలో ప్రారంభమవడంతో హైదరాబాద్‌లో జర్నలిజానికి బీజాలు పడ్డాయి.
3) 1927లో బి.ఎస్. వెంకట్రావ్ కృషితో 'ఆదిహిందూ మహాసభ' ఏర్పడింది. దీని తొలి అధ్యక్షుడు అరుంధతీ పుత్రుడిగా పేరుగాంచిన ఎమ్.ఎల్. ఆదయ్య.
4) బ్రహ్మ సమాజం మొదటి సమావేశం హైదరాబాద్ రెసిడెన్సీ బజారులో 1914లో జరిగింది. దీనికి అధ్యక్షుడు నారాయణ గోవింద వెలింకర్.

**85.** 1930లో ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహాన్ని సంస్థానాల్లో నిర్వహించకూడదని గాంధీజీ ప్రకటించినప్పుడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి కింది ఏ ప్రాంతానికి వెళ్లి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు?

1) మచిలీపట్నం
2) కాకినాడ
3) మద్రాసు, వేదారణ్యగృహం
4) నెల్లూరు, పల్లిపాడు

**86.** తెలంగాణలో మొదటిసారి భూమిని కొలిచి సర్వే నంబర్లు వేసి రైతులకు పట్టాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినవారు?

1) మీర్ తురాబ్ అలీఖాన్
2) మీర్ ఉస్మాన్ అలీఖాన్
3) రాజా రామేశ్వరరావు
4) చార్లెస్ మెట్కాఫ్

**87.** తెలంగాణ తొలి విప్లవయోధుడు సర్వాయి పాపన్న చరిత్రను తెలియజేసే గ్రంథం?

1) తెలంగాణ విప్లవ వీరులు
2) ముంతకబ్-ఉల్-లుబాబ్
3) కితాబ్-ఉల్-రెహ్లా
4) అన్నీ

**88.** కిందివాటిలో సరికానిది.

1) కుతుబ్‌షాహీలు 'మొహరం' వేడుకలు జరుపుకోవడానికి 1594లో 'బాద్షాహి-అషర్‌ఖానా'ను నిర్మించారు.
2) 1687లో ఔరంగజేబు కుతుబ్‌షాహీల రాజ్యాన్ని ఆక్రమించడంతో 'అబుల్-హసన్ తానీషా' సమాధి నిర్మాణం ఆగిపోయింది.
3) మక్కా మసీదును 'బైతుల్ అతిఖ్'గా అబ్దుల్లా కుతుబ్‌షాహీ వర్ణించాడు.
4) మక్కా మసీదు రూపశిల్పులు చౌదరి రాజయ్య, మీర్-ఫజి-ఉల్లా బేగ్.

**89.** కిందివాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.

A) గోల్కొండ కోటను 87 బురుజులు, 8 దర్వాజలతో నిర్మించారు. దీనిలో ముఖ్యమైంది ఫతే దర్వాజ.

B) హైదరాబాద్ నగరాన్ని త్రిభుజాకారంలో ఇస్ఫాహన్-నౌ అనే నగర నమూనా ఆధారంగా మీర్-మొమిన్-అస్త్రాబాదీ రూపకల్పన చేశాడు.

C) ఇబ్రహీం కులీకుతుబ్‌షా నిర్మించిన పురానాపూల్ వంతెనను ప్రేమ వంతెనగా పేర్కొన్న ఫ్రెంచిబాటసారి థెవ్‌నాట్.

D) గోల్కొండను ఆనుకొని ఉన్న నయాఖిల్లాలో 2015లో చేపట్టిన తవ్వకాల్లో 'చలిగాలి భవనం' బయటపడింది.

1) A, B, C, D 2) A, B 3) A, B, D 4) A, B, C

**90.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) కొళ్లూరు | i) కడప |
| B) పరిటాల | ii) అనంతపురం |
| C) గండికోట | iii) గుంటూరు |
| D) రామళ్లకోట | iv) కృష్ణా |

1) A-iv, B-iii, C-ii, D-i 2) A-iii, B-iv, C-i, D-ii

3) A-iii, B-i, C-ii, D-iv 4) A-iii, B-ii, C-i, D-iv

**91.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) చరిగొండ ధర్మన్న – శశిబిందు చరిత్రం 2) కందుకూరి రుద్రకవి – సుగ్రీవ విజయం

3) సారంగు తమ్మయ్య – భక్తి సంజీవని 4) సురభి మాధవరాయలు – చంద్రికాపరిణయం

**92.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) విశుద్ధమగ్గ | i) ప్రతి విద్యార్థి కంఠస్థం చేసేవాడు |
| B) అపోహ | ii) భావ వివేకుడు |
| C) తర్కజ్వాల | iii) ప్రమాణ సముచ్చయం |
| D) సుహృల్లేఖ | iv) థేరవాద బౌద్ధమత విజ్ఞాన సర్వస్వం |

1) A-i, B-ii, C-iii, D-iv 2) A-iv, B-iii, C-ii, D-i

3) A-ii, B-iv, C-iii, D-i 4) A-iii, B-iv, C-ii, D-i

**93.** కింది గ్రంథాలను, వాటిని అంకితమిచ్చినవారితో జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) తిక్కన ఆంధ్ర మహాభారతం | i) నాగయ్యగన్న మంత్రి |
| B) కేతన దశకుమార చరిత్ర | ii) నండూరి గుండన మంత్రి |
| C) మారన మార్కండేయ పురాణం | iii) హరిహర నాథుడు |
| D) మంచన కేయూర బాహు చరిత్ర | iv) సోమయాజి |

1) A-iii, B-iv, C-i, D-ii 2) A-iv, B-iii, C-ii, D-i

3) A-i, B-ii, C-iii, D-iv 4) A-ii, B-iv, C-i, D-iii

**94.** కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

A) రుద్రదేవ మహారాజు స్వాతంత్ర్య కాకతీయ రాజ్య స్థాపనకు గుర్తుగా రుద్రేశ్వరాలయాన్ని హన్మకొండలో నిర్మించాడు.

B) గణపతిదేవుడు క్రీ.శ. 1199 – 1262 వరకు పరిపాలించాడని, రాజుల సొంత భూమిని రాచపొలం అంటారని మంథెన శాసనం పేర్కొంటోంది.

C) అచ్చమైన జాను తెనుగులో గ్రంథాలు రాసే సంప్రదాయాన్ని ప్రారంభించి, జాను తెనుగు ఉద్యమకారుడిగా నన్నెచోడుడు ప్రసిద్ధిచెందాడు. ఇతడి రచన కుమారసంభవం.

D) జాయపసేనాని రాసిన నృత్త రత్నావళి గ్రంథం 'పేరిణి' నృత్యాన్ని గురించి వివరిస్తుంది. రసహృదయుల కోసం స్త్రీలు చేసే పేరిణి నృత్యాన్ని 'లాస్యం' అంటారు.

1) A, B, C సరైనవి
2) A, C, D సరైనవి
3) A. B, D సరైనవి
4) అన్నీ సరైనవి

**95.** తొలి కాకతీయులు ఆదరించిన మతం?

1) శ్వేతాంబర జైనం
2) దిగంబర జైనం
3) పాశుపత శైవం
4) వీరశైవం

**96.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| A) సౌమ్యనాథాలయం | i) నాగులపాడు |
| B) పచ్చల సోమేశ్వరాలయం | ii) పాలంపేట |
| C) కామేశ్వరాలయం | iii) నందలూరు |
| D) రుద్రేశ్వరాలయం | iv) పానగల్లు |

1) A-iii, B-iv, C-i, D-ii
2) A-i, B-iv, C-ii, D-iii
3) A-iii, B-i, C-iv, D-ii
4) A-iii, B-ii, C-i, D-iv

**97.** తెలంగాణలో అమల్లో ఉన్న కింది కొలత పద్ధతులను జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| A) ఇరుస | i) 40 కుంచాల ధాన్యం |
| B) తూము | ii) 80 కుంచాల ధాన్యం |
| C) పందుము | iii) 4 కుంచాల ధాన్యం |
| D) పుట్టి | iv) 2 కుంచాల ధాన్యం |

1) A-iii, B-iv, C-ii, D-i
2) A-iv, B-iii, C-i, D-ii
3) A-i, B-ii, C-iii, D-iv
4) A-iv, B-i, C-iii, D-ii

**98.** తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోలో రూపొందించిన 'సరసమై ఒరిగిన జాను తెనుగు' పద్యపాదాన్ని పాల్కురికి సోమనాథుడు ఏ గ్రంథంలో రచించాడు?

1) వృషాధిప శతకం
2) బసవపురాణం
3) పండితారాధ్య చరిత్ర
4) బసవోదహరణం

**99.** ఏ శాతవాహన రాజు కాలాన్ని ప్రాకృతానికి స్వర్ణయుగంగా పేర్కొంటారు?

1) యజ్ఞశ్రీ
2) గౌతమీపుత్ర శాతకర్ణి
3) హకుశ్రీ శాతకర్ణి/హాలుడు
4) కుంతల శాతకర్ణి

**100.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) టాలెమి | i) బృహత్‌కథ |
| B) పెద్ద ప్లీని | ii) గైడ్ టు జాగ్రఫీ |
| C) గుణాఢ్యుడు | iii) నేచురల్ హిస్టరీ |
| D) నాగార్జునుడు | iv) శూన్య సప్తశతి |

1) A-i, B-ii, C-iii, D-iv
2) A-iii, B-ii, C-iv, D-i
3) A-ii, B-iii, C-i, D-iv
4) A-iv, B-ii, C-i, D-iii

**101.** కిందివాటిని జతపరచండి.

| కులాలు | యాచక కులాలు |
|---|---|
| A) పద్మశాలి | i) బసవలు |
| B) మాదిగ | ii) సాధనాశూరులు |
| C) ముదిరాజ్‌లు | iii) ప్రధాన్ తెగ |
| D) గోండు తెగ | iv) కాకి పడగల |

1) A-iv, B-iii, C-ii, D-i
2) A-ii, B-i, C-iv, D-iii
3) A-i, B-ii, C-iii, D-iv
4) A-iv, B-i, C-ii, D-iii

**102.** కిందివాటిలో సరైనవి.

A) g విలువ ధృవాల వద్ద గరిష్ఠం, భూమధ్యరేఖ వద్ద కనిష్ఠం.

B) భూమి నుంచి పైకి లేదా లోతుకు వెళ్లేకొద్దీ g విలువ తగ్గుతుంది.

C) g విలువ చంద్రుడిపై 1.63 మీ./సె.$^2$, సూర్యుడిపై 27.4 మీ./సె.$^2$.

D) గురుత్వత్వరణం (g) వస్తువు ద్రవ్యరాశి (m) మీద ఆధారపడదు.

1) A, B
2) A, B, C
3) C, D
4) A, B, C, D

**103.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| A) హార్స్ పవర్ | i) $10^7$ ఎర్గ్‌లు |
| B) కిలోవాట్ | ii) 746 వాట్స్ |
| C) జౌల్ | iii) 1.34 హార్స్ పవర్ |
| D) రేడియన్ | iv) $57^\circ 18'$ |

1) A-ii, B-iii, C-i, D-iv
2) A-i, B-ii, C-iii, D-iv
3) A-ii, B-iv, C-i, D-iii
4) A-iii, B-ii, C-i, D-iv

**104.** కిందివాటిలో సరైనవి.

A) మానవ శరీర సాధారణ ఉష్ణోగ్రత 36.9°C లేదా 98.4°F

B) ప్రెషర్ కుక్కర్ లోపల ఉష్ణోగ్రత 120°C వరకు పెరుగుతుంది.

C) ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించడానికి ఉపయోగించే ప్రత్యేక సాధనం హిప్సా మీటర్.

D) పాదరసం విశిష్టోష్ణం 0.03 కేలరీ/గ్రా./°C (1 కేలరీ = 4.18 జౌల్స్)

1) A, B, C
2) B, C, D
3) A, B, D
4) A, B, C, D



www.eenadupratibha.net

**105.** కిందివాటిని జతపరచండి.

A) గాలి, నీరు, బంగారం, పాదరసం, ఆల్కహాల్ — i) ఫెర్రో అయస్కాంత పదార్థాలు

B) ఆక్సిజన్, నికెల్, మాంగనీస్, అల్యూమినియం — ii) డయా అయస్కాంత పదార్థాలు

C) Fe, Co, Ni, Gd — iii) పారా అయస్కాంత పదార్థాలు

D) ధ్రువసత్వానికి MKS — iv) వెబర్ ప్రమాణం

1) A-i, B-ii, C-iii, D-iv
2) A-ii, B-iii, C-i, D-iv
3) A-ii, B-i, C-iii, D-iv
4) A-i, B-iii, C-ii, D-iv

**106.** కిందివాటిలో సరైనవి.

A) అణుబాంబులో కేంద్రకవిచ్ఛిత్తి చర్య జరుగుతుంది.

B) హైడ్రోజన్ బాంబులో కేంద్రక సంలీన చర్య జరుగుతుంది.

C) థైరాయిడ్ గ్రంథి పనితీరును అయోడిన్ ఐసోటోప్‌తో పరీక్షిస్తారు.

D) న్యూక్లియర్ రియాక్టర్‌లు నియంత్రిత శృంఖల చర్య నియమంపై ఆధారపడి పనిచేస్తాయి.

1) A, B, C   2) A, C, D   3) A, B, C, D   4) A, B, D

**107.** కిందివాటిని జతపరచండి.

A) సోడియం బై కార్బోనేట్ ($NaHCO_3$) — i) స్టిబియం (Sb)

B) సోడియం కార్బోనేట్ ($Na_2CO_3$) — ii) హైడ్రార్జిరం (Hg)

C) యాంటిమోని లాటిన్ పేరు — iii) తినే సోడా

D) మెర్క్యురీ లాటిన్ పేరు — iv) ఉతికే సోడా

1) A-iv, B-iii, C-ii, D-i
2) A-iv, B-iii, C-i, D-ii
3) A-iii, B-iv, C-ii, D-i
4) A-iii, B-iv, C-i, D-ii

**108.** లోక్‌పాల్ అన్వేషణ కమిటీ గురించి కిందివాటిలో సరైనవి.

A) సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వం వహిస్తారు.

B) లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013లో ఆమోదం పొందింది.

C) అరుంధతీ భట్టాచార్య (ఎస్‌బీఐ మాజీ ఛైర్‌పర్సన్), ఎ.సూర్యప్రకాశ్ (ప్రసార భారతి ఛైర్‌పర్సన్), ఎ.ఎస్.కిరణ్ కుమార్ (ఇస్రో మాజీ అధిపతి), జస్టిస్ శఖరాం సింగ్ యాదవ్ (అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి), షబ్బీర్ హుస్సేన్, ఎస్.ఖండ్వావాలా, లలిత్ కె.పన్వర్, రంజిత్ కుమార్ (మాజీ సొలిసిటర్ జనరల్) సభ్యులు.

D) ప్రముఖ న్యాయ కోవిధుడిగా మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2018, ఏప్రిల్ 10న సభ్యుడిగా నామినేట్ చేశారు.

1) A మాత్రమే   2) A, B మాత్రమే   3) A, B, C మాత్రమే   4) అన్నీ

**109.** ఐక్యరాజ్య సమితి గురించి కిందివాటిలో సరైనవి.

A) ఐక్యరాజ్యసమితి ప్రస్తుత సెక్రటరీ జనరల్ – ఆంటోనియో గుటెరస్ (పోర్చుగల్)

B) అంతర్జాతీయ న్యాయస్థాన ప్రధాన కార్యాలయం – ది హేగ్ (నెదర్లాండ్స్)

C) యూఎన్‌వో ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది. ప్రస్తుత సభ్యదేశాలు 193.

D) యూఎన్‌వో పితామహుడు – ఉడ్రోవిల్సన్

1) A మాత్రమే
2) A, B మాత్రమే
3) A, C, D మాత్రమే
4) A, B, C మాత్రమే

**110.** భారతదేశం లౌకిక దేశం. ఎందుకు?

1) దేవాలయాలన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.
2) దేవాలయాల ఆర్థిక బాధ్యతలను ప్రభుత్వం చేపడుతుంది.
3) మతంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు.
4) మత మార్పిడులకు అనుమతిలేదు.

**111.** కిందివాటిని జతపరచండి.

A) ప్రజాస్వామ్య పరిరక్షణదినం — i) 1969, మే 17
B) సామూహిక సత్యాగ్రహం — ii) 1969, జూన్ 16
C) అమర వీరుల దినం — iii) 1969, మార్చి 17
D) నిర్బంధ వ్యతిరేక దినం — iv) 1969, ఏప్రిల్ 9

1) A-iii, B-iv, C-i, D-ii
2) A-i, B-ii, C-iii D-iv
3) A-iii, B-ii, C-i D-iv
4) A-iv, B-iii, C-i, D-ii

**112.** భారత్‌లో ప్రజాస్వామ్యం ఉంది.. కానీ ప్రజల భాగస్వామ్యం, సహకారం లేకుండా ప్రజాస్వామ్యం మనజాలదు అంటే

1) భారతదేశం అధ్యక్ష పాలనను కోరుకోవాలి
2) ప్రభుత్వంలో ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలనీ, సహకరించాలనీ ప్రభుత్వాలు నిర్బంధం చేయాలి.
3) ప్రజలు ప్రభుత్వానికి సహకరించి పాల్గొనాలి.
4) ప్రజలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి.

**113.** కిందివాటిని జతపరచండి.

| **కమిటీలు** | **అంశాలు** |
|---|---|
| A) 73వ రాజ్యాంగ సవరణ | i) గ్రామీణాభివృద్ధి కోసం పరిపాలన ఏర్పాటు |
| B) 74వ రాజ్యాంగ సవరణ | ii) రాష్ట్ర ఆర్థిక సంఘం |
| C) జీవీకే రావు కమిటీ | iii) మున్సిపల్ కౌన్సిల్ |
| D) ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ | iv) పంచాయతీరాజ్‌కు రాజ్యాంగ హోదా |

1) A-ii, B-iii, C-iv, D-i
2) A-ii, B-iii, C-i, D-iv
3) A-iii, B-i, C-ii, D-iv
4) A-iii, B-ii, C-iv, D-i

**114.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| A) జీవవైవిధ్య సదస్సు – 2012 | i) రెడ్ లిస్ట్ |
| B) ప్రత్యేక ప్రాంతానికి పరిమితమై ఉన్న వృక్ష, జంతు జాతులు | ii) కమ్‌లాంగ్ |
| C) 50వ టైగర్ రిజర్వ్ | iii) హైదరాబాద్ |
| D) అంతరించి పోయే జీవులను లెక్కించేది | iv) ఎండమిక్ జాతులు |
| | v) ఎపిడమిక్ జాతులు |
| | vi) రియో-డి-జెనిరో |

1) A-iii, B-iv, C-ii, D-i
2) A-vi, B-v, C-iv, D-iii
3) A-iii, B-iv, C-i, D-ii,
4) A-iv, B-iii, C-ii, D-i

**115.** బ్రిటిల్ నక్షత్రం, అంగుళ, త్రిపాద చేపలు జీవించే మండలం?

1) యుఫాటిక్ మండలం 2) అబైసల్ మండలం 3) బెథిలియల్ మండలం 4) అన్నీ

**116.** చార్లెస్ డార్విన్ 1885లో ఏ ఓడలో ప్రయాణించారు?

1) SHM బీగిల్ 2) MHS బీగిల్ 3) HMS బీగిల్ 4) ఏదీకాదు

**117.** కిందివాటిలో సరైంది.

A) వేరు బుడిపెతో సహజీవనం చేసే బ్యాక్టీరియా – రైజోబియం

B) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్ వాయువు మిశ్రమాన్ని – వాటర్ గ్యాస్ అంటారు.

1) A మాత్రమే సరైంది 2) B మాత్రమే సరైంది

3) A, B రెండూ సరైనవి 4) A, B రెండూ సరికావు

**118.** వాహనాల నుంచి వెలువడే శబ్దం, నాకింగ్‌ను నివారించడానికి పెట్రోల్ ట్యాంకుల్లో దేన్ని కలుపుతారు?

A) టెట్రా మిథైల్ లెడ్ B) టెట్రా ఇథైల్ లెడ్ C) ఇథైల్ మెర్కాప్టన్

1) A మాత్రమే 2) B మాత్రమే 3) C మాత్రమే 4) A, B మాత్రమే

**119.** కిందివాటిలో సరైంది.

A) గ్యాస్ లీకేజీని గుర్తించడానికి ఇథైల్ మెర్కాప్టన్ కలుపుతారు.

B) పేలుడు విస్ఫోటక పదార్థంగా నైట్రో గ్లిజరిన్‌ను ఉపయోగిస్తారు.

C) చక్కెర తయారీలో రంగును పోగొట్టడానికి, గన్‌పౌడర్ తయారీకి కట్టె బొగ్గును ఉపయోగిస్తారు.

1) A, C సరైనవి 2) B, C సరైనవి 3) A, B సరైనవి 4) A, B, C సరైనవి

**120.** కిందివాటిని జతపరచండి.

| విటమిన్స్ | వ్యాధి |
|---|---|
| A) విటమిన్ – ఎ | i) బెరిబెరి |
| B) విటమిన్ – బి | ii) రికెట్స్ |
| C) విటమిన్ – సి | iii) స్కర్వి |
| D) విటమిన్ – డి | iv) వ్యంధత్వం |
| E) విటమిన్ – ఇ | v) రేచీకటి |

1) A-v, B-iv, C-iii, D-ii, E-i 2) A-v, B-i, C-iii, D-ii, E-iv

3) A-i, B-ii, C-iii, D-iv, E-v 4) A-iii, B-ii, C-i, D-v, E-iv

**121.** కిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.

A) కాల్షియం – కండర సంకోచానికి అవసరం

B) అయోడిన్ – థైరాక్సిన్ హార్మోన్ ఉత్పత్తికి అవసరం

C) నైట్రోజన్ – మొక్కల పెరుగుదలకు, ప్రోటీన్ల తయారీకి అవసరం

D) ఐరన్ – హిమోగ్లోబిన్ తయారీకి, ఎనీమియా నిరోధానికి అవసరం

1) B సరైంది 2) C సరైంది

3) B, D సరైనవి 4) A, B, C, D సరైనవి

**122.** రేడియో కార్బన్ రైస్ పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?

1) ఆస్ట్రేలియా 2) మెక్సికో 3) నైజీరియా 4) ఫిలిప్పీన్స్

**123.** కిందివాటిలో యాంటీ బయాటిక్స్‌కు సంబంధించింది.

A) పెన్సిలిన్ B) స్ట్రెప్టోమైసిన్

C) జెంటామైసిన్ D) అమోగ్జిసిల్లిన్

1) A, B సరైనవి 2) C, D సరైనవి

3) A, B, C సరైనవి 4) A, B, C, D సరైనవి

**124.** కిందివాటిలో 'నేషనల్ గంగా రివర్ బేసిన్ అథారిటీ' (NGRBA)లో ప్రధాన లక్షణం.

A) నదీ పరివాహక ప్రణాళిక, నిర్వహణ.

B) జాతీయ స్థాయిలో నదీ కాలుష్య నివారణను తగ్గించడం.

C) నదులు ప్రవహించే రాష్ట్రాల ముఖ్యమంత్రులు రొటేషన్ పద్ధతిలో NGRBA ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరించడం.

1) A, B మాత్రమే 2) B, C మాత్రమే

3) A, C మాత్రమే 4) పైవన్నీ

**125.** 11 మీటర్ల ఎత్తు, ఆరెంజ్ రంగులో ఉన్న కొత్త జాతి అరటి మొక్కను ఇటీవల శాస్త్రవేత్తలు కనుక్కున్నారు. ఇది భారతదేశంలోని ఏ భూభాగంలో ఉంది?

1) అన్నామలై అడవులు 2) మైకాల కొండలు

3) ఈశాన్య వర్షపు అడవులు 4) అండమాన్ దీవులు

**126.** కిందివాటిని జతపరచండి.

A) రక్తాన్ని గడ్డకట్టించే ఎంజైమ్ i) థ్రాంబోసైట్స్

B) రక్తాన్ని గడ్డకట్టించే విటమిన్ ii) థ్రాంబోకైనేజ్

C) రక్తాన్ని గడ్డకట్టించే మూలకం iii) విటమిన్ – కె

D) రక్తాన్ని గడ్డకట్టించే కణాలు iv) కాల్షియం

E) రక్తాన్ని గడ్డకట్టించే కారకాలు v) ఫైబ్రియన్

1) A-v, B-iii, C-iv, D-i, E-ii

2) A-v, B-iii, C-iv, D-ii, E-i

3) A-ii, B-iii, C-iv, D-i, E-v

4) A-iii, B-i, C-iv, D-v, E-ii

**127.** సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (CCMB) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) బెంగళూరు 2) డెహ్రాడూన్ 3) హైదరాబాద్ 4) కోల్‌కతా

**128.** కిందివాటిలో సాత్పుర – అజంతా కొండల మధ్య నుంచి ప్రవహించే విదీర్ణధరి నది?

1) నర్మద 2) తపతి 3) సబర్మతి 4) గోదావరి

**129.** న్యూట్రాన్ల వేగం తగ్గించడానికి, డ్యుటీరియం ఆక్సైడ్ తయారీలో ఉపయోగించేది?

1) యురేనియం 2) జిర్కానా 3) భారజలం 4) టైటానియం

**130.** కిందివాటిలో సరైనవి.

A) భాగ్యరెడ్డి వర్మ దేవదాసీ విధానానికి వ్యతిరేకంగా హైదరాబాద్ రాష్ట్రంలో ఉద్యమాన్ని నడిపి ఆ వ్యవస్థను అంతం చేయడానికి నైజాంను ఒప్పించాడు.

B) ప్రేమికుడి ప్రేమను పొందే అంశంతో అమ్మాయిలు సాహిత్యం/ కవితా రూపంలో ప్రదర్శించే బృంద నాట్యాన్ని 'కురవంజి' అంటారు.

C) ఆదిలాబాద్‌కు చెందిన రాజగోండ్లు దీపావళికి పెద్ద ఎత్తున చేసే నాట్యాన్ని గుస్సాడీ అంటారు.

D) 'కొమురం భీం' సినిమా చిత్రీకరించిన 20 ఏళ్ల తర్వాత 2010 జులైలో విడుదలైంది. ఈ చిత్ర దర్శకుడు అల్లాణి శ్రీధర్‌కు దర్శకుడి తొలి ఉత్తమ చిత్రం జాబితాలో జాతీయ బహుమతి లభించింది.

1) A, D సరైనవి 2) B, C సరైనవి 3) A, B, C సరైనవి 4) అన్నీ సరైనవి

**131.** కిందివాటిలో సరైనవి.

A) లైంగిక అత్యాచారం, వేధింపుల నిరోధానికి జస్టిస్ జె.ఎస్. వర్మ అధ్యక్షతన కేంద్రం కమిటీని నియమించింది. దీని కోసం 2013, ఫిబ్రవరి 2న ఆర్డినెన్స్ జారీ చేశారు.

B) 1956 అక్రమ రవాణా నిరోధక చట్టానికి 2006లో సవరణ చేశారు.

C) బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని 2006లో చేశారు.

1) A సరైంది 2) C సరైంది 3) A, C సరైనవి 4) అన్నీ సరైనవి

**132.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| A) గ్రీన్‌పీస్ ఉద్యమం | i) అడవుల రక్షణ కోసం |
| B) చిప్కో ఆందోళన | ii) అణు పరీక్షలకు వ్యతిరేకంగా |
| C) మైరాపైబీ ఉద్యమం | iii) ఆనకట్టలకు వ్యతిరేకంగా |
| D) సైలెంట్ వ్యాలీ ఉద్యమం | iv) మద్యం వ్యతిరేక ఉద్యమం |

1) A-ii, B-i, C-iv, D-iii 2) A-i, B-ii, C-iii, D-iv

3) A-iv, B-iii, C-ii, D-i 4) A-ii, B-i, C-iii, D-iv

**133.** తెలంగాణ మేధావుల బృందం వరంగల్‌లో తెలంగాణ విద్రోహ దినాన్ని ఎప్పుడు పాటించింది?

1) 1989, నవంబరు 1 2) 1996, నవంబరు 1

3) 1997, నవంబరు 1 4) 1999, నవంబరు 1

**134.** కిందివాటిలో సరైనవి.

A) 22 క్యారెట్ల బంగారంలో కాపర్ శుద్ధత – 8.4%

B) ప్రపంచ సంతోష సూచీలో భారత్ – 122వ స్థానం

C) కొనసాగించే అభివృద్ధి సూచీలో భారత్ – 116వ స్థానం

D) ప్రపంచంలోనే తొలి సోలార్ ఆధారిత ఎయిర్ పోర్ట్ – కొచ్చి

E) 2018 యునెస్కో వారసత్వ సంపద జాబితాలో ముంబయికి చెందిన విక్టోరియా గొతిక్, రాజుభాయ్ క్లాక్‌టవర్‌ను చేర్చారు.

1) A, B, C సరైనవి 2) C, D, E సరైనవి

3) B, C, D, E సరైనవి 4) అన్నీ సరైనవి

**135.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) భారతీయ సేవకుల సంఘం | i) 1905 |
| B) మరాఠా పత్రిక | ii) 1881 |
| C) దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ | iii) 1884 |
| D) స్వపరిపాలన ఉద్యమం | iv) 1916 |

1) A-i, B-ii, C-iii, D-iv
2) A-i, B-iii, C-ii, D-iv
3) A-i, B-iv, C-ii, D-iii
4) A-i, B-ii, C-iv, D-iii

**136.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) లార్డ్ వెల్లింగ్టన్ కోరిక మేరకు గోఖలే రాజ్యాంగ సంస్కరణల నమూనాపై ఒక పథకాన్ని రూపొందించాడు. దీన్ని గోఖలే మరణానంతరం 1917లో ప్రకటించారు.
2) దక్షిణాఫ్రికాలో గుర్రం బండివాడు గాంధీని బండిలో కాకుండా కాళ్లు పెట్టుకునే మెట్లపై కూర్చోమని దౌర్జన్యం చేశాడు. ఇది ఆయన దక్షిణాఫ్రికాలో ఎదుర్కొన్న తొలి జాతి వివక్ష సంఘటన.
3) 1828లో రాజా రామ్మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజం ప్రధాన విధి ఏకేశ్వరోపాసనను ప్రచారం చేయడం.
4) భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే దాదాభాయ్ నౌరోజీ జాతీయ ఆదాయాన్ని లెక్కించాడు.

**137.** 'ఒకవేళ తిరుగుబాటు సఫలీకృతమైతే ఉద్యమకారులు కాలాన్ని మళ్లీ వెనక్కి మళ్లించిన వారవుతారు' అని 1857 తిరుగుబాటును ఉద్దేశించి ఈ వ్యాఖ్యలను చేసినవారు?

1) లార్డ్ కానింగ్
2) వి.డి. సావర్కర్
3) మజుందార్
4) కాయే, మాలిసన్

**138.** కిందివాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A) హిందూ వితంతు పునర్వివాహ చట్టం | i) విలియం బెంటింక్ |
| B) సతీ సహగమన నిషేధం | ii) లాన్స్ డౌన్ |
| C) వివాహ వయసు నిర్ధారణ చట్టం | iii) డల్హౌసి |
| D) శిశు హత్య నిషేధ చట్టం | iv) వెల్లస్లీ |

1) A-iii, B-i, C-ii, D-iv
2) A-i, B-ii, C-iii, D-iv
3) A-iv, B-iii, C-ii, D-i
4) A-iii, B-ii, C-iv, D-i

**139.** కిందివాటిలో సరైన వరుస క్రమాన్ని గుర్తించండి.

1) జస్టిస్ పార్టీ ఉద్యమం, కైవర్తుల ఉద్యమం, ఆత్మగౌరవ ఉద్యమం, నాయర్ ఉద్యమం
2) నాయర్ ఉద్యమం, కైవర్తుల ఉద్యమం, జస్టిస్ పార్టీ ఉద్యమం, ఆత్మ గౌరవ ఉద్యమం
3) నాయర్ ఉద్యమం, కైవర్తుల ఉద్యమం, ఆత్మగౌరవ ఉద్యమం, జస్టిస్ పార్టీ ఉద్యమం
4) ఆత్మ గౌరవ ఉద్యమం, కైవర్తుల ఉద్యమం, జస్టిస్ పార్టీ ఉద్యమం, నాయర్ ఉద్యమం

**140.** కిందివాటిలో సరైనవి.

A) జాతీయోద్యమంలో సమరశీల జాతీయవాద భావాలు ఏర్పడటానికి కారణం అతివాదులు.

B) బెంగాల్ రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా 1905, అక్టోబరు 15న బెంగాల్ ప్రజలు బెంగాల్ సంతాప దినంగా పాటించారు.

C) స్వదేశీ ఉద్యమ తీవ్రతను గమనించి 1917లో దశలవారీగా భారతీయులకు అధికారాలు సంక్రమింపజేస్తామని ప్రకటించిన బ్రిటిష్ ప్రభుత్వ కార్యదర్శి - మాంటేగ్.

1) A సరైంది 2) A, C సరైనవి 3) A, B సరైనవి 4) B, C సరైనవి

**141.** కిందివాటిలో సరైనవి.

A) సహాయ నిరాకరణోద్యమ నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా రాట్నంపై నూలు వడకడం, ఖద్దరు వస్త్రధారణ, మద్యనిషేధం, హిందూ ముస్లింల సఖ్యత, అస్పృశ్యత నివారణ లాంటివి చేపట్టారు.

B) స్వరాజ్య పార్టీ అనేక తీర్మానాలను కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టినప్పటికీ ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆచరణ కనిపించకపోయేసరికి 1927లో కేంద్ర శాసనసభ నుంచి స్వరాజ్ పార్టీ నిష్క్రమించింది.

C) 1928, ఆగస్టులో మోతీలాల్ నెహ్రూ సమర్పించిన నివేదికలో మొదటి అంశం కేంద్ర, రాష్ట్ర అధికారాల జాబితా.

D) గాంధీజీ 1930, మార్చి 12న కాలినడకన యాత్ర ప్రారంభించారు. 25 రోజుల్లో దాదాపు 200 మైళ్ల దూరాన్ని పూర్తిచేసి 1930, ఏప్రిల్ 6న దండి గ్రామాన్ని చేరుకున్నారు.

1) A, B, C, D సరైనవి 2) A మాత్రమే సరైంది

3) A, D సరైనవి 4) B, C సరైనవి

**142.** కిందివాటిని జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| A) గాంధీ–ఇర్విన్ ఒప్పందం | i) 1932, ఆగస్టు 10 |
| B) 2వసారి శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభమైంది | ii) 1932, సెప్టెంబరు 25 |
| C) కమ్యూనల్ అవార్డులు | iii) 1931, మార్చి 5 |
| D) పుణె ఒప్పందం | iv) 1932, జనవరి 4 |

1) A-iii, B-iv, C-i, D-ii 2) A-i, B-ii, C-iii, D-iv

3) A-iii, B-iv, C-ii, D-i 4) A-iii, B-i, C-ii, D-iv

**143.** కిందివాటిలో సరికాని సమాధానాన్ని గుర్తించండి.

1) కాంగ్రెస్‌లో ప్రత్యేకమైన సామ్యవాద వర్గాన్ని నిర్మించి, వామపక్ష భావాలకు అనుగుణంగా పనిచేయాలని నాసిక్ జైలులో (1933) నిర్బంధంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వాదులు నిశ్చయించుకున్నారు.

2) గాంధీ సత్యాగ్రహాన్ని నిలిపివేయడంతో అసంతృప్తికి లోనైన కాంగ్రెస్ సామ్యవాదులు 1934లో ఆచార్య నరేంద్రదేవ్ అధ్యక్షతన అఖిల భారత సోషలిస్ట్ పార్టీని స్థాపించారు.

3) క్రిప్స్ ప్రతిపాదనల్లో వివాదస్పద అంశం స్వదేశీ సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వడం.

4) క్విట్ ఇండియా ఉద్యమంలో అజ్ఞాతంగా పనిచేసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేసినవారు మహ్మదలీజిన్నా, జయప్రకాశ్ నారాయణ్.

**144.** రాబర్ట్ క్లైవ్ బెంగాల్‌ను విలీనం చేసుకోకపోవడానికి కారణం?

1) ప్రజలు తిరుగుబాటు చేస్తారనే భయం వల్ల. 2) బాధ్యత లేని అధికారాన్ని కోరుకోవడం.

3) తగినంత సైనిక బలం లేకపోవడం. 4) స్థానిక ఆచారాలు, విశ్వాసాలపై నమ్మకం ఉండటం.

**145.** కిందివాటిని చదివి సరైన సమాధానాలను గుర్తించండి.

A) నెహ్రూ ప్రభుత్వం 1953, డిసెంబరు 22న పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 1954, జూన్‌లో హైదరాబాద్‌ను సందర్శించింది. 1955, సెప్టెంబరు 29న తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

B) బెంగాల్ ముఖ్యమంత్రి బి.సి. రాయ్, బిహార్ ముఖ్యమంత్రి ఎస్‌కే సిన్హాలు తమ రెండు రాష్ట్రాలను విలీనం చేసి, 'పశ్చిమ బెంగాల్ – బిహార్ సంయుక్త రాష్ట్రం' ఏర్పాటు చేయాలని రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌కు ప్రతిపాదించారు.

C) తెలంగాణ ప్రాంతీయ కమిటీకి 1958లో చట్టబద్ధత లభించినప్పటికీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్యవర్గాన్ని నియమించారు.

D) 1956, ఫిబ్రవరి 20న పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. పెద్ద మనుషుల ఒప్పందంపై 1956, జులై 15న ఆంధ్ర – తెలంగాణ నాయకులు సంతకాలు చేశారు.

1) A, D సరైనవి
2) B, C సరైనవి
3) A, C సరైనవి
4) B, C, D సరైనవి

**146.** కిందివాటిలో సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

A) తెలంగాణ ఉద్యమం మొదట పాల్వంచలో ప్రారంభమైంది. తెలంగాణ రక్షణలను అమలు చేయించుకునే లక్ష్యంతోనే 1968లో ప్రచార ఉద్యమం కొనసాగింది.

B) కార్పొరేషన్‌లో, స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు వర్తించవని 1969, జనవరి 2న హైకోర్టు తీర్పు ఇచ్చింది.

C) బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం 1969, జనవరి 18న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి తెలంగాణ రక్షణ అమలు విషయమై ఒక నిర్ణయం తీసుకుంది.

D) 1969, మార్చి 3న తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ సంస్థ తొలి బంద్‌ను పాటించింది.

1) A, D సరైనవి
2) B, C సరైనవి
3) అన్నీ సరైనవి
4) A, B, D సరైనవి

**147.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| A) నిర్మల్ క్రాఫ్ట్ | i) మిద్దె రాములు |
| B) బ్రాంజ్ క్రాఫ్ట్ | ii) అహ్మద్ షా |
| C) ఒగ్గు కథ | iii) నిమ్మ నాయకుడు |
| D) బిద్రి కళలు | iv) కాడర్ల రామయ్య |

1) A-iii, B-iv, C-i, D-ii
2) A-i, B-ii, C-iii D-iv
3) A-iii, B-ii, C-i D-iv
4) A-iv, B-ii, C-i, D-iii

**148.** 1942లో వాహిని సంస్థ తెలంగాణ రైతు కవి అయిన 'భక్తపోతన' పై చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించింది ఎవరు?

1) జె.ఎఫ్. మదన్
2) ధరన్ గంగూలీ
3) బి. నరసింగరావు
4) కె.వి. రెడ్డి

**149.** ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ రాజధానిగా 1973, జనవరి 18న రాష్ట్రపతి పాలన విధించినప్పుడు ముఖ్యమంత్రి ఎవరు?

1) మర్రి చెన్నారెడ్డి
2) పి.వి. నరసింహారావు
3) జలగం వెంగళరావు
4) కాసు బ్రహ్మానందరెడ్డి

www.eenadupratibha.net

**150.** భారతదేశంలో ప్రవహించే ఉపనదులను వాటి పొడవు ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి.

A) భీమా B) మంజీర C) యమున

D) తుంగభద్ర E) మూసీ

1) C, A, B, D,E 2) E, D, B, A, C

3) E, C, B, A, D 4) B, A, D, C, E

**సమాధానాలు**

1-2; 2-3; 3-1; 4-4; 5-3; 6-2; 7-3; 8-4; 9-1; 10-2; 11-4; 12-4; 13-2; 14-3; 15-1; 16-2; 17-4; 18-4; 19-4; 20-2; 21-4; 22-2; 23-1; 24-3; 25-1; 26-2; 27-3; 28-4; 29-4; 30-1; 31-3; 32-1; 33-4; 34-2; 35-4; 36-3; 37-3; 38-2; 39-4; 40-1; 41-3; 42-4; 43-4; 44-2; 45-1; 46-2; 47-1; 48-4; 49-2; 50-4; 51-4; 52-4; 53-3; 54-3; 55-3; 56-4; 57-2; 58-3; 59-3; 60-4; 61-3; 62-1; 63-4; 64-3; 65-3; 66-3; 67-2; 68-4; 69-2; 70-4; 71-2; 72-2; 73-4; 74-2; 75-1; 76-4; 77-2; 78-3; 79-2; 80-1; 81-2; 82-3; 83-1; 84-3; 85-2; 86-3; 87-2; 88-3; 89-3; 90-2; 91-1; 92-2; 93-1; 94-4; 95-2; 96-1; 97-2; 98-3; 99-3; 100-3; 101-2; 102-4; 103-1; 104-4; 105-2; 106-3; 107-4; 108-4; 109-4; 110-3; 111-1; 112-4; 113-2; 114-1; 115-2; 116-3; 117-3; 118-2; 119-4; 120-2; 121-4; 122-2; 123-4; 124-1; 125-4; 126-3; 127-3; 128-2; 129-3; 130-4; 131-4; 132-1; 133-2; 134-4; 135-1; 136-2; 137-2; 138-1; 139-2; 140-2; 141-2; 142-1; 143-4; 144-1; 145-2; 146-1; 147-1; 148-4; 149-2; 150-1.

**(ఈ ప్రశ్న పత్రాన్ని వరంగల్‌లోని త్రివేణీ స్టడీ సర్కిల్ నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net